

వర్షానికి కూలిన ఇండ్లు

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయి పల్లి గ్రామ పంచాయతి పరిధిలో గల షెరిగుడా గ్రామంలో శుక్రవారం ఉదయంగొల్ల మల్లేశ్ ఇంటి కప్పు, గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కూలిపోయిందని, దాదాపు 40 వేల నష్టం జరిగినట్లు సర్పంచ్ శంకర్ తెలిపారు.

మహమ్మదాబాద్: గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న ముసరువాహనకు శుక్రవారం మండల పరిధిలోని మంగంపేట్ గ్రామంలో మూడు ఇండ్లు కుప్పకూలాయి, మంగంపేట తండలో ఒక ఇల్లు కూలిపోవడం జరిగింది. ప్రమాదవశాత్తుగా ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాసిల్దార్ ఆంజనేయులు ఉటాహుటిన గ్రామానికి వెళ్లి కూలిన ఇండ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సర్పంచ్ శ్రీనివాస్ కు సూచించారు.

అంత్యక్రియలకు అనిరుద్ రెడ్డి ఆర్థిక సాయం



మిడ్జిల్ : మండల కేంద్రానికి చెందిన గోస్కే మాసయ్య హఠాత్తుగా గుండెపోటుతో మరణి ంచాడు. విషయం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలుసు కున్నడు. గోస్కే మాసయ్య మృతి పట్ల సంతాపం తెలిపి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా వారి కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అంది ంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తంగెళ్ల అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ ఎండి గౌస్, జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, వార్డు సభ్యులు కోట్ల పర్వతాలు, టౌన్ జనరల్ సెక్రెటరీ గోదా కృష్ణ, సీనియర్ నాయకులు బండి వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి జహీర్,లక్ష్మారెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

నాలుగున్నర సంవత్సరాలుగా కాలయాపన..

- ఎన్నికల వేల హడావిడి చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..!
- ప్రజలను మభ్య పెట్టేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం
- కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్



. నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు విషయంలో నాలుగున్నర సంవత్సరాల పాటు కాలయాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎన్నికల సమయంలో వంద పడకల ఆసుపత్రి అంటూ హడావిడి చేయడం పై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే అనేక నియోజకవర్గాలలో 100 పడకల ఆసుపత్రుల భవనాల నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే అదిగో వచ్చే ఇదిగో వచ్చే అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి కాలం గడిపాడన్న విమర్శలు ఉన్నాయి. పక్కనే ఉన్న అచ్చంపేట, జడ్చర్ల నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేల కృషి వల్ల 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ మాత్రం ఇప్పటికి అతి గతి లేదు ఇది మన ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనం అంటూ పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు.

-ఎన్నికల వేల ఎమ్మెల్యే హడావిడి అంతా ఇంతా కాదు..!

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్ది ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు.. ఇటీవల మంత్రి హరీష్ రావును కలిసి 100 పడకల ఆసుపత్రికి నిధులు మంజూరు చేయాలని అడగడం చూస్తుంటే ఆయన ఇన్నాళ్లు ఏం చేశారు అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మూడు ఎకరాల భూమి ని సేకరించాం నిధులు కేటాయించాలని మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. నిధులు వచ్చేది ఎప్పుడు 100 పడకల ఆసుపత్రి నిర్మించేది ఎప్పుడు అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ప్రజలను మభ్య పెట్టేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు.



పట్టణంలో 100 పడకల ఆసుపత్రి విషయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రయత్ని స్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడు విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఆసుపత్రి గురించి పట్టించుకోని ఎమ్మెల్యే ఎన్నికలు సమీపిస్తున్నందున హడావిడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆయన మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

-అనిల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు

ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఎస్సీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మా సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్స్ లో సర్వే చేశామని తెలిపారు. హాస్టల్స్‌లో చాలా సమస్యలు నెలకొని ఉన్నాయని, హాస్టల్స్ తెరిచి నెలరోజుల పైన అయిన విద్యార్థులకు సరిపడా నోట్ బుక్స్ ఇవ్వలేదని, బట్టలు, దుప్పట్లు, ప్లేట్స్, గ్లాసులు, పెట్టెలు, బెడ్స్,ఇంత వరకు ఇవ్వలేదన్నారు.మిడ్జిల్, హన్వాడలో సొంత భవనాలు నిర్మించాలని, బాలికల హాస్టల్స్ లో నైట్ వాచ్ మెన్ నీ నియమించాలని కోరారు. టౌన్ కార్యదర్శి ఆది విష్ణు,నాయకులు వేణు,కురుమూర్తి, బచన్న పాల్గొన్నారు.

'9 లక్షల దరఖాస్తుల బుట్టలో వేసిన కేసిఆర్ ప్రభుత్వం'

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ముస్లింలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండుసార్లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 9.53 లక్షల దరఖాస్తులను కెసిఆర్ ప్రభుత్వం బుట్టలో వేసిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మాటలు నమ్మి 2013 2018 ఎన్నికల సందర్భంగా ముస్లిం పేదలందరూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలు దరఖాస్తులు చేసుకుంటే పట్టించుకోని ఈ ప్రభుత్వం చెత్త కుండీలో పడేసిందని వారు ఆరోపించారు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి ముస్లింలను మజ్జిగ చేసుకునేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మున్సిపల్ శాఖ మంత్రి కే తారక రామారావు హోం శాఖ మంత్రి మహమూద్ ఆలీ కలిసి వారం రోజుల్లో ముస్లిం పేదలందరికీ లక్ష రూపాయలు ఇస్తామంటూ మోసపూరిత మాటలు మాట్లాడారని వారు అన్నారు. అదే సభలో హరీష్ రావు ముస్లింలను పకీర్లు అంటూ మాట్లాడడం ముస్లింలను అవమాన పరచడం అవుతుందని వారు అన్నారు. వెంటనే మంత్రి రాష్ట్ర ముస్లింలందరికీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముస్లింలను అవమానపరిచిన హరీష్ రావు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేని ఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన శాంతి ముబారక్ బచ్చ ముబారక్ గా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కడ షాది ముబారక్ డబ్బులు రాలేదని అరాకొరగా పిల్లలు ఎదిగిన తర్వాత వస్తున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు అనిత, మీడియా సెల్ కన్వీనర్ బెనహర్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 7న షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ ఉర్సు

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం రామయ్యబౌలీలోగల హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా ఉర్సు వేడుకలను వచ్చేనెల 7న ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ బుర్హాన్ ఖాద్రీ షర్ఫీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఉర్సు ఉత్సవాల పోస్టర్లను హైదరాబాద్ జామీయ నిజామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సయ్యద్ సఫీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా ముతవల్లీ షేక్ సైఫోద్దీన్ ఖాద్రీ షర్ఫీ, రహెమతుల్లా ఖాద్రీ, జామియా మజీద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ సనా, సెక్రటరీ అబ్దుల్ జకి, మహ్మద్ ఇసాక్, జహంగీర్ పాషా ఖాద్రీ, మహ్మద్ కలీం ఖాద్రీ, సయ్యద్ సుల్తాన్ చిష్టీ, ఖతాల్ హుస్సేని, మహ్మద్ మజహర్ షరీఫ్ ఖాద్రీ, షేక్ షర్ఫి మహ్మద్ పర్వేజ్, మహ్మద్ జహీర్, మహ్మద్ షాకీర్ అలీ, అమెర్ షర్ఫీ మహ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మిడ్జిల్ : మండల కేంద్రానికి చెందిన బరిగెల చెన్నయ్య ఆకస్మికంగా మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5,000 మరియు గ్రామ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి 3,000 మొత్తం8,000 రూపాయలను కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎంపిపి బరిగెల సుదర్శన్ ,జిల్లానాయకులు సుధా బాల్ రెడ్డి చైర్మెన్ శ్రీనువాస్ రెడ్డి, అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ పద్మ మల్లయ్య,వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్ కావాలి ఆంజనేయులు, టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్ నాయకులు బాలయ్య,ఆచారి గంజిశేఖర్, జితేందర్ రెడ్డి నాగయ్య,దానయ్య,ఉషయ్య శివయ్య, రమేష్, రవీందర్, రవీంద్రా,మల్లేష్,సైదులు, రాములు,పాల్గొన్నారు.

మల్కచెరువుకు గండి

మహమ్మదాబాద్ : గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న ముసరువానకు మండల పరిధిలోని అతి పెద్ద చెరువు గురువారం రోజు కురిసిన వర్షానికి నీటి ప్రవహం ఎక్కువ కావడంతో తూము దగ్గర పెద్ద గండి ఏర్పడింది. శుక్రవారం ఉదయం తెలుసుకున్న తాసిల్దార్ ఆంజనేయులు.. స్థానిక ఎస్సై సురేష్..చెరువు దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఇరిగేషన్ వారితో మాట్లాడి మల్కచెరువు తూము దగ్గర ఏర్పడిన గండి నీ వెంటనే పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ వారికి సూచించారు.

ఇంటర్ డిగ్రీ బి.టెక్ పూర్తి చేసినవారికి మంచి అవకాశం

మహబూబ్ నగర్ : ఇంటర్, డిగ్రీ ,బీటెక్ పూర్తి చేసుకున్న వారికి మాస్టర్ చదువుల కోసం బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఒక మంచి ప్లాట్ ఫా కల్పిస్తున్నట్లు మహబూబ్ నగర్ డైరెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ గంజి లింగయ్య టవర్స్ లో ఉన్న బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ కార్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సెంటర్ హెడ్ కెట్ కి, కౌన్సిలర్ శైలి బి, నిర్వాహకులు లార్డు రెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూరారం వాగుని తహసిల్దార్‌పరిశీలన

బాలానగర్ : గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు మంచి పనులను బాలానగర్ తాసిల్దార్ శ్రీనివాస్ శుక్రవారం వంతెన పనులను పారుతున్న నీటిని పరిశీలించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకో వాలని సూరారం గ్రామ సర్పంచులను కుడిత్యాల చర్చించారు.

వాస్తవాలు తెలుసుకోండి, నిజాలు మాట్లాడండి

నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ టిఆర్ఎస్‌నాయకుల పై అనిరుద్ రెడ్డి చేసిన ఆరోపణలు పై ఖండించిన బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు , వైస్ ఎంపీపీ వెంకటాచారి శుక్రవారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు అక్రమ నిర్మాణాలు, బాలానగర్ పెద్ద చెరువుకు నీరు వచ్చి నాళాలు మట్టి వేసి పూడ్చి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్ని మీరు తెలిపినందున అనిరుధ్ రెడ్డి మీరు ఉమ్మడి బాలానగర్ మండల వాసివై నిజాలు తెలుసుకోకుండా, వెనకాల ఉన్న వారు చెప్పింది విని మాట్లాడి మి యొక్క స్థాయిని తక్కువ చేసుకోకండి. మీరు ఎమ్మెల్యేగా పోటి చేయాలని ఉన్నప్పుడు మి పాదయాత్రలో ఎవరైన చెప్పిన విషయాలు బాగా ఆలో చించి మాట్లాడండి. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో దగ్గర 4 ఏకారం స్థలము దానం చేసింది కాంగ్రెస్ వెంకటలక్ష్మిరెడ్డి. తను 204 205 206 సర్వే నంబర్ లో 4 ఎకరాలు ఇచ్చింది వాస్తవము కాదా.? ఇ స్థలం ఎప్పుడో 30 సం॥ క్రితం ఇచున్నారు. 30.4.2011లో సుశిల ఎమ్మార్వో అప్పటి జిల్లా కలెక్టర్ పురుషోత్తం రెడ్డి గారికి 0-18 గుంటల భూమి దానం చేసిన వెంకట లక్ష్మారెడ్డి మండల కాంప్లెక్ కొరకు పెట్టుకున్న ధరకాస్తు ని పంపడం జరిగింది. అప్పుడు మల్లు రవి గారి (కాంగ్రెస్) ఉండడం జరిగింది.11.04.2012 జిల్లా కలెక్టర్ కి మల్లు రవి తన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ వెంకట లక్ష్మారెడ్డి గారికి 0-18 గుంటల భూమిని ఇపించడం జరిగింది. %చీఉ జు%2 /80/2012 కలెక్టర్ ద్వారా 0-18 గుంటల భూమిని ఇవ్వడం జరిగింది. ల్యాండ్ ఇపించింది కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుకున్నది కాంగ్రెస్ నాయకుడు వెంకట లక్ష్మారెడ్డి గారి కుమారుడు రాజేందర్ వెంకట్ గ్రామ పంచాయితీ .06/05/2018లో శాంతి దాస్ రామ్ నాయక్ (కాంగ్రెస్ సర్పంచ్) గృహనిర్మాణ అనుమతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇందులో టిఆర్ఎ నాయకులు కబ్జా అన్నారు కదా! ఒకసారి ఆలోచించండి. ఇందులో ఎవరికి సంబంధంకలెక్టర్ రొనాల్డ్ రాస్ నిలిపివేయడానికి అనుమతి ఇచ్చారని చెప్పున్నారు కదా చూయించండి. టిఆర్ఎస్ నాయకుల పై లేనిపోని ఆరోపణలు చేస్తే సాహించేదిలేదన్నారు. ఈ కార్యక్రమం లో ఆచారి ,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ,డైరెక్టర్ నర్సింహులు, యువనాయకులు రాఘవేందర్, అశోక్ పాల్గొన్నారు.



రైతు కడుపునిండా తింటున్నడు... కంటి నిండా నిద్రపోతున్నడు

- కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడు గంటల కరెంటు అయ్యే పని కాదు
- మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో నల్గొండ రైతు బోర్ల రామిరెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమైక్య రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు హయాం నుంచి రాజశేఖర్ రెడ్డి పరిపాలన వరకు కరువుతో తెలంగాణ రైతులు, ప్రజలు తీవ్రంగా అల్లాడి పోయారని రాష్ట్రం ఏర్పడిన తర్వాతే కడుపునిండా తింటున్నారని... కంటి నిండా నిద్రపోతున్నారని నల్గొండకు చెందిన రైతు బోర్ల రాంరెడ్డి మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో రామిరెడ్డి మంత్రిని కలిసి నాటికి నేటికి రాష్ట్రంలో వ్యవసాయంలో వచ్చిన మార్పును తెలియజేశారు. తనకున్న 40 ఎకరాల పొలానికి నీళ్ల లేక సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు 100 బోర్లు వేయించానని అందుకే తనను అందరూ బోర్ల రామిరెడ్డి అని పిలవడం ప్రారంభించారని మంత్రికి తెలిపారు. సొంతూరులో బోర్లు పడక పక్క ఊరిలో బోర్లు వేయించి అక్కడి నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకొచ్చి వ్యవసాయం చేసిన పరిస్థితిని గుర్తు చేసుకున్నారు. అప్పుడు కరెంటు సక్రమంగా లేక అర్ధరాత్రి పూట ఎప్పుడు వస్తుందో తెలియక స్టార్టర్ల వద్ద తలపెట్టి పడుకున్న రోజులు ఇంకా మర్చిపోలేదన్నారు. నీళ్ల, కరెంటు కోసం పడిన గోస మామూలుగా ఉండేది కాదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమైక్యరాష్ట్రంలో ఎదుర్కొన్న కష్టాలన్నీ తొలగిపోయాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెసోళ్ల చెప్పినట్లు మూడు గంటల కరెంటు అంటే మళ్ళీ మునుపటి రోజులు తప్పవని రైతు రామిరెడ్డి మంత్రి దృష్టికి తీసుకుపోయారు. వ్యవసాయాన్ని పండుగ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో పడరాని పాట్లన్నీ పడినా వ్యవసాయాన్ని వదలకుండా కష్టపడి నేటి తరానికి బోర్ల రామిరెడ్డి లాంటివారు ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశంసించారు.

మోదీ వచ్చాక.. చరిత్రకు వక్రభాష్యం



- హంతకులను గొప్పవారుగా సంబోధన
- ఎస్వీకే ట్రస్టు చైర్మన్ ఎస్.వినయ కుమార్
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ప్రారంభం



వనపర్తి : భారతదేశంలో మోదీ అధికారంలోకి వచ్చాక చరిత్రకు వక్రభాష్యం చెబుతున్నారని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టు చైర్మన్ ఎస్. వినయ కుమార్ అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 3 రోజుల శిక్షణా తరగతులను స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల్లో భాగంగా గాంధీజీ హంతకుడు, దళిత కమ్యూనిస్టు- అనుభవాలు అనే పుస్తకాలపై వినయ కుమార్ వివరించారు. చరిత్రను వక్రీకరించేందుకు బిజెపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే గాంధీ హంతకుడని, గాడ్సే దేశ భక్తుడని ప్రచారం ప్రారంభించారని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రాహ్మణుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ, పరిపాలనా విధానం కొనసాగిం దన్నారు. గాంధీజీ అహింసా నినాదంతో స్వాతంత్ర్య సంగ్రామానికి నాయకత్వం వహించాడన్నారు. కానీ గాంధీజీ వెంట ఉండే బ్రాహ్మణులు పోరాటానికి సహకరించారని తెలిపారు. రానురానూ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు గాంధీజీ చేతుల్లోకి వెళ్లడంతో బ్రాహ్మణ వర్గం గాంధీజీపై అక్కసు వెళ్లగక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను గాంధీ నుంచి తప్పించాలని చేయని ప్రయత్నం లేదన్నారు. బ్రాహ్మణ రాజ్యంలో దళితుల మూతికి ముంత, నడుముకు చీపురు కట్టే దుర్మార్గమైన సంస్కృతి ఉండేదన్నారు. దాన్ని గాంధీజీ వ్యతిరేకించి అందరూ సమానంగా జీవించాలని సూచించారన్నారు. దీంతో ఇది నచ్చని బ్రాహ్మణ నాయకులు కొందరు ఆర్ఎస్ఎస్‌లో చేరారని తెలిపారు. స్వాతంత్ర్యానికి మూడేళ్ల ముందే గాంధీజీ కాంగ్రెస్ పగ్గాలను వదిలించుకున్నా రన్నారు. హిందూమహాసభ అనంతరం సావర్కర్ ఆర్ఎస్ఎస్‌ను కొనసాగించారన్నారు. అందులో సావర్కర్ శిష్యుడిగా నాథూరాం గాడ్సే చేరాడన్నారు. దళిత కమ్యూనిస్టు అనుభవాలు పుస్తకాన్ని బాబాజీ రాంచంద్ర మోరే రచించారన్నారు. కోస్టల్ ప్రాంతంలో జన్మించిన మోరే కమ్యూనిస్టుగా ఎందరినో పార్టీలోకి



తెచ్చారన్నారు. బ్రిటీష్ కాలంలో దళితులకు చదువు నేర్పించే విషయంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. బ్రిటీష్ కాలంలో దళితులకు నీళ్ల ఇచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. విద్యావంతుడైన మోరే 1923లోనే దళితులకు ఒక బొట్టుకు ఒక గ్లాసు నీరు, ఒక గ్లాసు టీ ఇచ్చే విధానాన్ని ముందుకు తెచ్చారన్నారు. 1927లో జరిగిన మహత్ చెరువు పోరాటంలో ఆయన పాల్గొన్నారన్నారు. కమ్యూనిస్టుగా మొట్టమొదటి సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మోరే అన్నారు.

డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ గాంధీజీ పాత్ర - కమ్యూనిస్టు పాత్ర అంశంపై కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తమకు విజయవాడలో క్లాసు బోధించారన్నారు. ఒక్కరే 12 గంటలపాటు పోరాటంపై వివరించారన్నారు. గాంధీ దేశ జాతిపితపై చెడు ప్రచారం చేస్తున్నారన్నారు. బిజెపి - ఆర్ఎస్ఎస్ గాడ్సేను దేశ నాయకుడని పొగుడుతుండటం దుర్మార్గమన్నారు. నేహ్రూ, గాంధీజీలు దేశ విభజనకు వ్యతిరేకమని వివరించారు. కమ్యూనిస్టులు నిజాయతీగా ఉంటారని, చావుకు ముందు 15 రోజుల ముందు ఢిల్లీ అల్లర్లపై కమ్యూనిస్టు నాయకులను ఆశ్రయించారన్నారు. 1936లోనే కాంగ్రెస్‌ను గాంధీజీ వీడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపిఎం జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్, పార్టీ జిల్లా, మండల, ప్రాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి : .ప్రజాసంఘాలు





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అగత్యాలకు బాధిత చేస్తూ ఆ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గడియారం చౌరస్తాలో మణిపూర్ లో జరుగుతున్న మరణ హోమాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వ , కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంపిఎస్ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి బాధితులకు రక్షణ కల్పించాలన్నారు. మహిళలపై అత్యాచారాలు చేసి నగ్నంగా ఊరేగించిన వారిని కఠినంగా శిక్షించాలని, మతోన్మాద గుండాలపైన కఠిన చర్యలు చేపట్టాలని ,ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలను కట్టుదిట్ట ంగా అమలు చేయాలనిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్స్ ఫోరం అధ్యక్షులు సుందర్పాల్ టిపిఎస్కే, తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక జిల్లా కన్వీనర్ వీ కురుమూర్తి, సిఐటి యూజిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,హమాలి సంఘం జిల్లా కార్యదర్శి గోనెల నాగరాజు ,కేవీపీఎస్ జిల్లా నాయకులు ఆది విష్ణువర్ధన్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్, ,అంజనేయులు, సిఐటియు పట్టణ నాయకులు రాజ్ కుమార్, నరసింహులు, శ్రీనివాసులు, గోవర్ధన్, గోనెల ఆంజనేయులు, హైమద్ ,జంగిర్ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మణిపూర్ లో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మణిపూర్ లో ఇద్దరు ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిషి జూనియర్ కళాశాల విద్యార్థులతో నిరసన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, గత రెండు మాసాలుగా మణిపూర్ లో జరుగుతున్నటువంటి హింస కాండపై అక్కడ కారకులైనటువంటి దుండగులను శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు మణికంఠ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రథయాత్ర కు బ్రహ్మ రథం పడుతున్నా సీపీయస్ ఉద్యోగ ఉపాధ్యాయులు

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని చేపట్టిన రైతయాత్రకు ఉద్యోగుల ఉపాధ్యాయులు పడుతున్నారని టీఎస్‌సిపి.ఎస్.ఈ.యు జిల్లా అధ్యక్షులు సన్నాసన బాలస్వామి అన్నారు. శుక్రవారం జల సౌదలోని వివిధ ఉద్యోగులతో కలిసి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమయి రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుతూ మహబూబ్ నగర్ జిల్లాలోకి జూలై 30న ప్రవేశిస్తుందని అదేవిధంగా యాదాద్రి లో జూలై 31 న ముగుస్తుందన్నారు. ఈ రథయాత్ర లో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పాత పెన్షన్ సాధించుకోవాలని తెలిపారు. సిపిఎస్ రద్దు అనేది ఉద్యమం ద్వారానే ఫలిస్తుందని అందుకే ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కూడా టీఎస్ సీపీఎస్ఈ యు పిలుపునిచ్చిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా నాయకులు ఆంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కార్తిక్, మహమూద్, ప్రియాంక , లావణ్య, చంద్రకళ, హబీబ్ ఖాన్, ఉమాదేవి, రవిరాజా,లలిత,ప్రవీణ్, నతనియల్, నవీన్,తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్ నగర్ : గత 26 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్ల సంఘం భూత్పూర్ మండల అధ్యక్షులు బాలరాజు అన్నారు. శుక్రవారం రిలే నిరాహార దీక్షలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 26 రోజులుగా స్కూల్ స్వీపర్లు సమ్మె చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. స్వీపర్లు అందరికీ కనీస వేతనం 27,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, మరణించిన వారి స్థానంలో వారి వారసులకు నియామక పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్లు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని, ఉన్నత విద్యపై సమితి తల్లి ప్రేమ చూస్తున్నారని ఆరోపించారు 33 జిల్లాల సమావేశం 22 తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు, నరసింహులు గౌడ్, విజయకుమార్ ,జయమ్మ ,కే నర్సింలు, రత్నమాల, వెంకటమ్మ ,వెంకటయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సీఐటీయూ





నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గ్రామ పంచాయతీ కార్మికులందరినీ వెంటనే పర్మనెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం భూత్పూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎర్రజెండాలు ప్లకార్డ్స్ చేత భూని ఎంపీడీవో కార్యాలయానికి నినాదాలు చేసుకుంటా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి గారికి మరియు ఎంపీడీవో మున్ని గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్,భూత్పూర్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మైబు జీ నారాయణ గారు బండి చంద్రమ్మ మైసమ్మ నందవరం అంజమ్మ కార్మికులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 17 రోజులుగా చేస్తున్న సమ్మె గురించి పాలకులకు పట్టవా అని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 17వ రోజు జేఏసి సిఐటియు, ఐఎఫ్టియుసి , ఏఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి అంబేద్కర్ చౌరస్తా దగ్గర వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి రాజ్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా నాయకుడు వెంకటేష్, , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బాలనాగయ్య ఐఎఫ్టియు గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు, సంతోష ఆంజనేయులు, ఏం చెన్నయ్య, బాలకృష్ణయ్య, నాగప్ప, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మె యధావిధిగా కొనసాగుతుందని కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం కోయిలకొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 16వ రోజు జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు నర్సింలు సిఐటియ నాయకులు కృష్ణయ్య కురుమూర్తి మాణిక్యం కురుమయ్య బాలకృష్ణయ్య నరసింహులు పాల్గొన్నారు .

డిగ్రీ కళాశాల సమస్యలపై వినతి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని డిగ్రీ కళాశాల సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గదుల సంఖ్య కాలేజీ పైభాగాలు నిర్మించినప్పటికీ వెళ్ళటానికి మెట్లు నిర్మించలేదు. అదేవిధంగా కాంపౌండ్ లేకపోవడం వలన అడవిలోంచి విషపురుగులు కళాశాలలోకి వస్తున్నాయని, త్రాగడానికి నీళ్లు కూడా లేవని, ఇట్టి విషయం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఇట్టి డిగ్రీ కాలేజ్ సమస్యలను 18వ తేదీన పరిశీలించినట్లు తర్వాత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌కు నాలుగు రోజుల్లో సమస్యలను ప్లానింగ్ చెప్పాలని అడిగినట్లు తెలిపారు. అందుకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కూడా సహకరించాలని పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రమేష్, మండల నాయకులు భాను, ప్రణయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



నీలినాలుక వ్యాధి నిరోధక టీకా

పెబ్బేరు : మండల పరిధిలోని వైశాఖాపూర్ గ్రామంలో శుక్రవారం గొర్రెలలో వాతావరణ మార్పుల వల్ల ప్రభలే నీలినాలుక వ్యాధినిరోధక టీకా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట్ల బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు. గొర్రెలకు నీలినాలుక నివారణ టీకాలు వేసినట్లు యాదవ సంఘం అధ్యక్షులు మధుగని రామకృష్ణ యాదవ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయం తర్వాత గొర్రెల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తూ గొర్రెలకు ఏడాదికి నాలుగు సార్లు ఉచిత నట్టాల నివారణ మందులు పంపిణీ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు మధుగని రామకృష్ణ, వైస్ ఎంపీపీ కోట్ల బాల్‌చంద్రారెడ్డి, ఉప సర్పంచు సంద ఎల్లయ్య, వెటర్నరీ సిబ్బంది కొండన్న, యాదవసంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నేటి సంస్మరణ సభ వాయిదా

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో నేడు నిర్వహించ తలచిన స్వర్గీయ సాయిచంద్ సంస్కరణ సభ వాయిదా వేస్తున్నట్లు సాయిచంద్ మిత్రబృందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సాయిచంద్ సంస్కరణ సభను వాయిదా ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున ఇట్టి విషయాన్ని అందరూ గమనించాలని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సంతాపం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ అన్న శ్రీనివాసులు గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆ కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, గాడి కృష్ణమూర్తి, గడ్డమీద శ్రీనివాసులు, రియాజ్, రామకృష్ణ, పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆంటీ లార్వా సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెబ్బేరు : పెబ్బేరు ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రం పెబ్బేరులో 7వ వార్డ్ (చెంచు వాడాలో) ప్రజలకు వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, అతిసార వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిమెంట్ ట్యాంక్‌లో, పులా కుండీలో, ఎయిర్ కూలర్, వాటర్ డబ్బలో నీరు నిలవకుండా చూడాలని స్థానిక హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎం వెంకటమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త సరళ, బ్రీడింగ్ చెక్కర్ నరసింహ, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వీపనగండ్ల : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురం, బొల్లారం గ్రామాలలో గ్రామాలలో పారిశుద్ధ్యంపై వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలలో ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే ముందస్తుగా వారి వివరాలు సేకరించి వారికి పరీక్షలు, చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ఇండ్ల ముందు పరిసరాలలో మురికినీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, పద్మ, మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ హేమ వర్ధన్, పంచాయతీ కార్యదర్శులు ఎంఎల్‌హెచ్‌పీ మన్నెమ్మ డీసీహెచ్ఎస్ కలమ్మ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా పీర్ల పండుగ

పెబ్బేరు : కుల మతాలకతీతంగా పీర్ల పండుగను జరుపుకోవడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని పీర్ల చావిడని సందర్శించిచారు. పీర్ల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్ల దగ్గర ప్రార్థన చేశారు. తొందరలోనే పీర్ల చావిడి మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి, వైస్ చైర్మన్ కర్రే స్వామి, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, మేకల సుమతీ ఎల్లయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి,



నాయకులు గౌని బుచ్చారెడ్డి, ఎండి ముస్తాక్, అక్కల జ్యోతి, భారతి, కుమ్మరి రాజు, బలరాం నాయుడు, వేణుగోపాల్ శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జన గోడపత్రిక విడుదల

ఆత్మకూరు : కార్మిక సమస్యల సాధనకై ఆగస్టు 4న హైదరాబాదులోని ఇందిర పార్క్ దగ్గర జరిగే కార్మిక గర్జనను అధిక సంఖ్యలో పాల్గొనాలని శుక్రవారం అమరచింత పట్టణంలోని మార్క్స్ భవనంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక గర్జన గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు మాట్లాడుతూ శ్రమ సమస్త సంపద మూలం. కానీ ఆ శ్రమజీవుల్లో జీవితాలు చీకట్లు కమ్ముతున్నాయి. చాలీచాలని జీతభత్యాలతో ఎలాంటి సామాజిక భద్రత లేని స్థితిలో కార్మికుల కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పట్ల గొప్ప గౌరవం ఉందని పాదాలు కడుగుట, శాలువాలు కప్పి, సఫాయి అన్న సలామంటూ పేపర్లకు, టీవీలకు ఫోజులిచ్చే మోడీ, కేసీఆర్‌లలో ఈ శ్రమజీవులు ఆకలి కేకలు తెలియవన్నారు. కార్మికుల సంక్షేమానికి తిలోదకాలుగా ఇచ్చే 29చట్టాలను గంగపాలు చేసి పారిశ్రామికవేత్తలు సరిపడే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లు రూపొందించిన మోడీ ఆ కోడ్‌లకు అనుకూలంగా రూల్స్ రూపొందించారని, కావున వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకు ఆగస్టు 4న కార్మిక గర్జనకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి భవ ప్రగతిశీల భవన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భక్తరాజ్, కె.ప్రేమరత్నం, జిల్లా అఖిల భారత రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

రేవల్లి : మండల పరిధిలో చెన్నారం గ్రామంలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం బందెల కిషన్‌రెడ్డి(35), తండ్రి సాయిరెడ్డి పొలంలో వ్యవసా యం చేసేవారు ఊరికి పొలం దూరం ఉండడంతో పొలంలో కొత్త ఇల్లు కట్టుకొని అక్కడే ఉంటున్నారు. ఈ నెల 17న చనిపోయిన కిషన్‌రెడ్డిని తండ్రి మందలించాడు. అదే రోజు రాత్రి ఇద్దరూ కలిసి భోజనం



చేసి పడుకున్నారు. తెల్లవారుజామున లేచి చూస్తే కొడుకు కనిపించలేదు. ఇంతకుముందు కూడా ఇలాగే చెప్పకుండా వెళ్ళిపోయేవాడు వస్తాడులే అనుకుంటే 3రోజులు గడిచిన ఇంటికి రాలేదని తండ్రి వెతకగా, ఊరిలో ఉన్న పాత ఇంటి దగ్గర కుళ్ళిపోయిన వాసన రావడంతో మృతుడి పెద్దనాన్న కొడుకు బాబాయ్ సాయిరెడ్డికి చెప్పడంతో తలుపులు తెరిచి చూస్తే కొడుకు మరణించి ఉన్నాడు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పగా పూర్తి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దేశ పురోగతికి ఆర్థిక విధానాలే మూలాధారం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- వనపర్తిలో 3రోజుల శిక్షణా తరగతులు ప్రారంభం

వనపర్తి : ప్రపంచంలో ఏదేశమైనా పురోగతి సాధించాలంటే ఆ దేశ ఆర్థిక విధానాలే మూలాధారం అవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అభిప్రాయపడ్డారు. సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన 3రోజులు శిక్షణా తరగుతులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన శుక్ర వారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల్లో వర్తమాన రాజకీయ అంశాల పై జాన్‌వెస్లీ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలు అంతర్జాతీయంగా చాలా వేగంగా ప్రభావం చూపుతున్నా యని తెలిపారు. ధనిక-మధ్య తరగతి దేశాల మధ్య వర్గవ్యత్యాసాలు ప్రపంచ వ్యాప్తంగా పొడసూపుతున్నాయని చెప్పారు. పెట్టుబడిదారి వ్యవస్థకు మూలం అమెరికా దేశమన్నారు. అలాంటి అమెరికా కూడా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడు తోందన్నారు. అక్కడ మూడు ప్రధాన బ్యాంకులు మూతపడ్డాయన్నారు. ఉద్యోగు లకు జీతాలు కూడా ఇవ్వలేక అప్పులు చేస్తోందన్నారు. అమెరికా 27లక్షల బిలియన్ డాలర్ల సంపదతో సంపన్న దేశాల్లో ముందుందన్నారు. దానికి భిన్నంగా ఇతర దేశాలతో పోల్చితే చైనాలో ఆర్థిక అభివృద్ధిరేటు పెరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగానూ అభివృద్ధి చెందిన దేశాల్లోనూ నిరసనలు పెరిగాయన్నారు. ఒక్క శాతం జనాభా ఉన్న సంపన్నుల చేతుల్లో 99శాతం సంపద పోగయ్యి ఉందన్నా రు. ధరల పెరుగుదలతో అన్ని దేశాల్లోనూ నిరుద్యోగం పెరిగిందని, కార్మిక, కర్షకులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాటో దేశాల కూటమిలో చేరాలనుకున్న ఉక్రెయిన్‌ను రష్యా వ్యతిరేకించిందన్నారు. దానిఫలితమే సంవత్సరకాలంగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అన్నారు. అలాగే చైనాపై అమెరికా ఆంక్షలు విధిస్తున్నా కొన్ని సంపన్న దేశాలు చైనాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. 5జి, స్పేస్‌లో శాస్త్ర సాంకేతిక రంగా ల్లో తానే సొంతంగా రాణిస్తోందన్నారు. ఎన్ని విపత్తులు ఎదురైనా అన్ని రంగాల్లో నూ అభివృద్ధి సాధిస్తోందన్నారు. శ్రీలంక ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోం దన్నారు. మనదేశంలో మోడీ రాకముందు రూ.50లక్షల కోట్ల అప్పులుంటే మోడీ వచ్చాక రూ.150లక్షల కోట్లకు పెరిగిందన్నారు. అమెరికాలో 80డాలర్లతో మనిషి సగటు జీవనం సాగిస్తుంటే, మనదేశంలో 2డాలర్లతోనే జీవనం సాగించాల్సి వస్తోందన్నారు. దేశ జీడీపీ 6శాతానికి పడిపోయిందన్నారు. మనదేశం అభివృద్ధిలో 132వ స్థానంలో ఉండగా, తలసరి ఆదాయంలో 145వ స్థానానికి దిగజారిందన్నారు. రక్తహీనతతో దేశంలో 50శాతం మంది మహిళలు బాధపడుతున్నారన్నారు. 60శాతం మంది పిల్లలు బరువు తక్కువగా పుడుతున్నారన్నారు. సంపన్నులకే సబ్సిడీలు, రుణాలు అందజేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ శక్తులను దించేందుకు మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొస్తే, దేశ రైతులంతా తిరగబడితే వెనక్కి తగ్గిందన్నారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికవర్గం పెద్దఎత్తున పని చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటుపరం చేస్తోందన్నారు. దేశంలోని లౌకిక వాదాన్ని దెబ్బ తీస్తోందని, హిందూత్వ రాజ్యంగా మార్చాలని బీజేపీ చేస్తోందన్నారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేసిందన్నారు. దేశంలో మత ఘర్షణలు చొప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. గుజరాత్, మణిపూర్‌లో ఘటనలు ఇందుకు ఉదాహరణలన్నారు. గిరిజనులు,



గిరిజనేతరుల మధ్య చిచ్చుపెట్టి 100మందిని హత్య చేయించిందన్నారు. రాష్ట్రాల్లోని వ్యవస్థలను కూలదోసి తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తోందన్నారు. కమ్యూనిస్టులే టార్గెట్‌గా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు పని చేస్తున్నాయని చెప్పారు. చరిత్రను వక్రీకరించేందుకు సినిమా రంగాన్నీ వాడుకుంటోందని వివరించారు. ఈ ప్రమాదకర ఫాసిస్టు ధోరణి కలిగిన బీజేపీని ఓడించేందుకు కమ్యూనిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. దేశంలో, రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా కలిసొచ్చే లౌకిక శక్తులను కలుపుకొని కమ్యూనిస్టులు పని చేస్తారని చెప్పారు. రాష్ట్రంలోనూ బలంగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీతో లోపాయికారి ఒప్పందం చేసుకుంటుందోలేదో వేచి చూడాలన్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని, ప్రజా వ్యతిరేకత కలిగిన పార్టీలను ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి.జబ్బార్, పార్టీ జిల్లా, మండల, ప్రాక్షన్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి.. కదం తొక్కిన జీపీ కార్మికులు

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా పాలకేంద్ర నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడికి కదం తొక్కారు. అనంతరం దాదావు గంటన్నర పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాష్ట్ర కన్వీనర్ పి.అరుణ్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌లు



మాట్లాడారు. స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తు, జనారోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 11వ పీఆర్‌సీ జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు రూ.15,600, కారోబార్ బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.19,500 వేతనం ఇవ్వాలని, ప్రమాద భీమా రూ.10లక్షలు, సాధారణ మరణానికి రూ.5లక్షలు భీమా కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ 17 డిమాండ్లతో గత కొంతకాలంగా ప్రభుత్వానికి విన్నవించుకున్న చెవిటివానిలా వ్యవహరించడంతో అనివార్యంగా జులై 6వ తేదీ నుండి సమ్మె చేస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర శాసనసభ తీర్మానం చేయాలని, రాష్ట్రంలో ఉన్న 50వేల మంది పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న, కనీస వేతనాల చట్టం అమలు కాక, సెల్యూట్ సన్మానాలతో సరిపెడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా కేసీఆర్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిస్టం రద్దుచేసి అందరిని రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి, ఇచ్చిన మాట తప్పినాడని వారు గుర్తు చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్ 26న తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో అమలు చేయలేదని వారు తెలిపారు. సఫాయి కార్మికులు సిఫాయిల్ల ఉద్యమిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సమస్యలు పరిష్కారం



చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. 17 డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని ఏవో గారికి అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్ఎన్.రమేష్, సూర్యవంశం రాము, గోపాలకృష్ణ, ఐఎఫ్‌టీయూ నాయకులు కురుమయ్య, గణేష్, సుబ్బయ్య, గ్రామపంచాయతీ కార్మికులు, వెంకటేష్ అనిప్ దాస్, భాస్కర్, బాలకృష్ణ చారి, పుష్పలత, శివరాజు జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతులకు మెరుగైన ఉచిత విద్యుత్ : మంత్రి

- తీరనున్న లో-వోల్టేజ్ సమస్యలు

పెబ్బేరు : దేశంలోనే తెలంగాణ రైతులకు మెరుగైన ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుమ్మడం గ్రామంలో నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి మండల ప్రజాప్రతిని ధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా ఉండేందుకు అవసరమున్న చోట విద్యుత్ ఉప కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంటుతో పాటు గృహ వినియోగదారులకు విద్యుత్ సమస్య తీరనుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు, జడ్పిటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, సింగల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, జగన్నాథం నాయుడు,



వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచులు సువర్ణ, రాజ వర్ధన్ రెడ్డి, జూదం వెంకటేష్, గట్టయ్య, రంగ దాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక...

పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజలకు చేరువలో ఆరోగ్యశ్రీ సేవలు : మంత్రి

పెబ్బేరు : గ్రామీణ, మండల, పురపాలక ప్రజలు ప్రభుత్వం అందించే ఆరోగ్య శ్రీ సేవల కోసం పెద్దపెద్ద పట్టణాలకు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజలకు చేరువలో ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో శ్రీ సరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ డయాలసిస్ సేవలను మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం, ప్రజాప్రతినిధులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో పెబ్బేరు పురపాలక కేంద్రంలో శ్రీ సరోజినీ ఆసుపత్రి ఏర్పాటు చేశారని, ఇందులో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలు అందించేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా రోగుల కు మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని ఆస్పత్రి యాజమాన్యానికి మంత్రి సూచించారు. జిల్లాలో సరోజినీ ఆసుపత్రికి ఆరోగ్య సేవలో అందించే అవకాశం కల్పించినందుకు ఆసుపత్రి



యాజమాన్యం ఆర్థోపెటిక్ వైద్యులు డాక్టర్ భరత్‌కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, జడ్పిటీసీ పెద్దింటి పద్మా వెంకటేష్, సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండరామిరెడ్డి, కౌన్సిలర్లు, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచులు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు - మన బడి పనులు పూర్తి చేయండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్



నవతెలంగాణ -వనపర్తి

మొదటి విడతలో చేపట్టిన మన ఊరు మనబడి అభివృద్ధి పనులు ఆగస్టు చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం చారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ, మున్సిపల్ శాఖతోపాటు వైద్యశాఖ అధికారులతో మన ఊరు - మన బడి కార్యక్రమ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ పాఠశాలల మరమ్మతులు, నిర్మాణానికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే మండల అధికారులతో చర్చించి పరిష్కరించాలని అక్కడ పరిష్కారం కానీ పక్షంలో తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పనులు మాత్రం ఆగస్టు చివరిలోగా పూర్తి కావాలని ఆదేశించారు. పడమటి తండా పాఠశాల నిర్మాణానికి గల స్థల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఘనపూర్ తహసిల్దార్‌ను ఆదేశించారు. వనపర్తి నడిబొడ్డున గల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పెబ్బేరు పట్టణంలో పాఠశాల భవనాల నిర్మాణంలో జాప్యం జరగడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయడమే కాకుండా నాణ్యతలో లోపాలు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పానగల్ జెడ్పిహెచ్ఎస్ మండలంలోని శాఖాపూర్ షేర్ పల్లి మరియు ఘనపూర్ మండలం ఉప్పరపల్లి గ్రామాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలు గ్రామ పెద్దలతో సర్పంచ్ యుక్తంగా చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. నిర్మాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు. భూమి కేటాయింపులు బదలాయింపులు నిబంధన ప్రకారం జరగాలకోరారు. టెక్నికల్‌గా చిన్న చిన్న పొరపాటు జరిగితే భవిష్యత్తులో నష్టం జరుగుతుందని ఇంజనీర్లు ఈ విషయంలో దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఈడబ్ల్యూఐడీసీ, పబ్లిక్ హెల్త్, ఇంజనీర్లు, సీపీఓ, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో జీవిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు ఉదయం పాఠశాల ప్రారంభం మొదలు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్కూల్ పిల్లలను అదేవిధంగా ఉపాధ్యాయులను ఆరోగ్యకరంగా ఉంచుతున్న స్వీపర్ల పట్ల ప్రభుత్వ యొక్క నిర్లక్ష్యం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ కోశాధికారి నరసింహ బాలస్వామి ఉపాధ్యక్షులు నరసింహ సలీం సహాయ కార్యదర్శి రామేశ్వరమ్మ పద్మ అలివేల అర్జున్ మామదల్లి రామస్వామి నారాయణ గౌడ్ నారాయణ నిరంజన్ పుల్లయ్య జయమ్మ నారాయణ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



23న జరిగే మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

కల్వకుర్తి : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో 24న ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నా గోడ పత్రిక శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అప్రజాస్వామ్య పద్ధతిలో ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. జాతీయస్థాయిలో ఒక వేదికగా ఏర్పడి ఉద్యమించేందుకు సిద్ధమవుతున్నామని అన్నారు. మహా ధర్నాకు ప్రతి ఉద్యోగి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లింగమయ్య, నెహ్రూ ప్రసాద్, నాగభూషణం, రాములు, వెంకటయ్య, కృష్ణయ్య, రాజు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవాలి

తాడూర్ : జిలుగు విత్తనంతో రసాయనక ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చు శుక్రవారం పోల్మూర్ గ్రామం లో జాఫర్ పొలం సందర్శించడం జరిగింది ఒక్క ఎకరా పొలంలో జీలుగు విత్తనం 12 కిలోలు చల్లుకోవడం వల్ల నాలుగు టన్నుల పచ్చి రొట్టె ఎరువు పొలానికి అందుతుంది దీనివల్ల రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ కుమార్ విస్తీర్ణ అధికారి చంద్ర ప్రకాష్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

24న మైనార్టీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

కల్వకుర్తి : మండలంలో మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 24న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని స్థానిక ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవులు తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లా డారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలతో ఉద యం 10:30 కు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

నిరుపేదలకు ఎమ్మెల్యే కొండంత అండ

కొల్లాపూర్ రూరల్ : నిరుపేదలకు ఎమ్మెల్యే కొండంత అండ ఉన్నారని నార్లపూర్ గ్రామస్తులు తెలిపారు. కొల్లాపూర్ మండలం పరిధిలోని రాంనాయక్ తండా నార్లపూర్ గ్రామానికి చెందిన శంకర్ ప్రమాదవశాత్తూ కిందపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి వివరించారు. వారు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకుని సిఎం.కేసీఆర్ పథకం కింద 2,50000ల ఎల్వోసిని మంజూరు చేయించి నేడు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.

విష జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త వహించండి

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో ఉన్నటువంటి హాస్టలను సూపర్వైజర్ బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఆరోగ్య సిబ్బంది సందర్శించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వాతా వరణంలో చోటు చేసుకునే మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గ్రామంలోని వసతి గృహ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత హ్యాండ్ వాషింగ్ గజ్జి పంగల్ ఇన్ఫెక్షన్ పొడిదినం గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ హాస్టల్ వార్డెన్ యాదయ్య, ఆశా వర్కర్ వరలక్ష్మి ఉన్నారు.

బీఆర్ఎస్‌లో గౌరరం సర్పంచ్, ఉప సర్పంచ్ చేరిక

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గౌరరాం గ్రామానికీ చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ హసీనా బేగం,ఉప సర్పంచ్ తయ్యాబ్, వార్డు సభ్యులు గుంత కృష్ణా,సీనియర్ నాయకులు ఎండీ కుతుబ్,మొల్ల జంగీర్,కదిరే బురాన్,50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీనీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

గ్రామరైతువేదికను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలోని రైతు వేదికను జిల్లా వ్యవసాయాధికారి పి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మిక తనకి చేశారు. కార్యాలయంలోని క్లస్టర్ కి సంబంధించిన రిజిస్టర్లను మరియు గ్రామంలోని రైతుల సమస్యలను వ్యవసాయ విస్తరణ అధికారి శిరీషను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పంట నమోదు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా పంట పొలాలకు వెళ్లి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, ఏఈఓలు ముజీద్ ,జానకి రాములు, రాధ తదితరులు ఉన్నారు.

గవర్నమెంటు ఉద్యోగికి ట్రాన్స్‌పర్లు సహజమే.

నవ తెలంగాణ- కందనూలు

గవర్నమెంటు ఉద్యోగికి ట్రాన్స్‌పర్లు సహజమేనని ఎస్పీ కే మనోహర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసులో పోలీస్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఏఆర్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్న టువంటి ముగ్గురు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ట్రాన్ఫర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కే మనోహర్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడి ఎల్ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ పాల్గొని గత నాలుగు సంవత్సరాల నుండి నాగర్ కర్నూల్ జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఆర్ఐలు ట్రాన్స్‌పరు అయ్యారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్ర మంలో పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఎస్ఐ గుణవర్ధన్ ఉన్నారు.


పార్టీ బలోపేతానికి బూత్ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ -తెలకపల్లి

గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి ఆదేశంతో ముమ్మరంగా గ్రామాలలో బిఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కమ్మారెడ్డిపల్లి గ్రామంలో క్లస్టర్ ఇంఛార్జి రెడ్డపాకుల రమేష్ ఆధ్వర్యంలో గ్రామ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బంగారయ్య,సిద్దార్థ్ రెడ్డి,గ్రామ నాయకులు భరత్ ,విష్ణువర్ధన్ రావు, రాజు, యశ్వంత్, సుల్తాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి గారి ఆధ్వర్యంలో శుక్రవారం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేస్తున్న ఆరోపణలను మరియు నాయకులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బి ఆర్ ఎస్ నాయకులు కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను తప్పుడు వాగ్దానాలను ప్రశ్నించేది పోయి ఎమ్మెల్యే గారి మెప్పుకోసం లేనిపోని ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవులను అనుభవించి పార్టీలపై పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు ఈ కార్యక్రమంలో మండల గ్రామాల మరి యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్‌టియుసి నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలి

పెద్దకొత్తపల్లి : మండలంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని పెంచి పెద్దవి చేస్తే అవి మనకు ఎంతో తోడ్పడతాయని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆదిరాల గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



కందనూలు : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీజనల్ వ్యాధుల పట్ల వివిధ శాఖల అధికారులు అనుసరించాల్సిన విధానాలపై కోఆర్డినేషన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట అవసరమైన మందు పిచికారి చేయాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వ్యాపు తో పాటు ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని దీనికోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతీ శాఖను ఆదేశించారు. ఎక్కువగా నీళ్ల నిలువ ఉండే చోట మత్స్యశాఖ ఆధ్వర్యంలో గంబుసియా చేపలు పెంచడం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా అందించే త్రాగునీటిలో కలుషితం లేకుండా చూడాలన్నారు.ఎక్కడైనా పైపులు లీకైతే వెంటనే మరమ్మతు చేయాలని మిషన్ భగీరథ ఈఈ ని ఆదేశించారు. వ్యాధుల నివారణ కోసం పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. హాస్టల్లో తనిఖీ చేసి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్య వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, డీఈఓ గోవిందరాజులు, డిపిఆర్ఓ సీతారాం, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకట దాస్ అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల బతుకులు మారేది ఎన్నడు

- యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య
- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

నవతెలంగాణ- వంగూరు

పేదల బతుకులు మారేది ఎన్నడు అని యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో శిథిలావ్యస్థకు చేరుకున్న 30 కుటుంబాల ఇండ్లను ఆయన పరిశీలించారు .ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు శిథిలావ్యస్థకు చేరుకున్న ఇండ్లు ఇప్పుడా అప్పుడా కూలిపోయే ప్రమాద భరితంగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు కురువకుండా ఉండేందుకు తాట్ పాల్ కవర్లను ఇంటిపై కప్పుకోవడానికి 30 కుటుంబాలకు పంచడం జరిగింది అని వారు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం లో దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళితుల యొక్క సమస్యలు బాగోగులు కష్టసుఖాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. కావున అందరికీ న్యాయమైన పాలన అందాలంటే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి చరమగీతం పాడాలని వారు అన్నారు.

గతంలో ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇచ్చినటువంటి ఇండ్లు తప్ప, ఇప్పటివరకు డబల్ బెడ్ రూములు ఇస్తానని ఇచ్చినటువంటి దాఖలాలు ఎక్కడ కూడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న పేదలపై సోయి లేదని ఎదవ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు శర్మ నాగరాజు అల్లే నాగరాజు శ్రీను గురవయ్య తదితరులు ఉన్నారు

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- దండాలు పెడుతూ జీపీ కార్మికుల సమ్మె
- జిపి ట్రాక్టర్ ముందు కార్మికుల నిరసన
- 16 వ రోజుకు చేరిన సమ్మె
- ఉరేసుకుంటూ నిరసన



నవతెలంగాణ- తాడూర్

గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలనిసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు వంట వార్పు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని అక్రమంగా తొలగింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న , ఖైరత్ పాష ,ఈసుబ్బి బాలయ్య బాలస్వామి, జంగయ్య, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ విమర్శించారు.శుక్రవారం ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు, కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, కృష్ణయ్య, బాలరాజు, చందు, చంద్రయ్య, లక్ష్మి, మామియా, ఈశ్వర్, ఈశ్వరయ్య, అమ్ములమ్మ, చిన్నమ్మ, పెంటమ్మ, శాలమ్మ వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

బల్మూరు : దండాలు సీఎం సారు మా సమస్యలు వినండి సార్ అంటూ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడారు.



ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నిరంజన్ కొండయ్య ,శంకర్ ,ముస్తఫా గ్రామ పంచాయతీల కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారు.

తెలకపల్లి : ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ తీరుకు నిరసనగా గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిపి కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం తాత్కాలిక పోటీ కార్మికులను తీసుకువచ్చి కుట్రలు చేస్తుందని వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి సిఐటియు నాయకులు శివ రాములు అన్నారు.వంగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 15 రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా ఉరి వేసుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మౌలానా జనార్దన్ వెంకటయ్య ఈదమయ్యా బాలనారి రేణుక లక్ష్మయ్య రాఘవేందర్ లింగమయ్య తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, బిచ్చన్న, ఆనంద్ ,కే నరసింహ, ఎస్ రాములు, జంపులు, వి రాజు, బాలమ్మ, ఉదయకుమార్ ,పి చెన్నమ్మ ,మహేష్, గోవిందమ్మ ఎల్లమ్మ , చేన్నమ్మ, చంద్రకళ, బాలమ్మ, జ్యోతి, కాసిం, జలాల రేణుక, సిద్దిరాములు, సాతాపూర్ లక్ష్మయ్య ,హంస ,ఏ మల్లేష్, రవి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన సంపూర్ణ మద్దతు అనంతరం మాట్లాడుతూ గత 16 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వెంటనే కనీస వేతన చట్టం అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, శంకర్, మల్లేష్, పరుశరాములు, కృష్ణయ్య సాయమ్మ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.







మణిపూర్ ప్రభుత్వాన్ని తక్షణం బర్త్ రఫ్ చేయాలి

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర మణిపూర్ రాష్ట్రం లో గిరిజన మహిళలపై జరిగినటువంటి సంఘటనకు నిరసనగా ఐద్వా, సిఐటియు, కేవీపిఎస్,ప్రజా సంఘాలా ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన యావత్ భారతావని ఉలికిపడి తలదించుకునే విధంగా జరిగిన దారుణ సంఘటనను గిరిజన సంఘాలు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు,



ప్రజాసంఘాలు, పౌర హక్కుల సంఘాలు ఖండించాలని కోరారు. హింసకాండ కు పాల్పడుతున్న వారిపై తక్షణం కఠిన చర్యలు తీసుకోని శాంతిని నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి బి లావణ్య, వసంత, ప్రమీల, ఖాదర్, బి మాధవి, ఆమ్లమ్మ, కెవిపిస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, రాజు, రాము, ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

తాడూర్ : దేశంలోని మహిళలకు రక్షణ ఇవ్వలేని ప్రధానమంత్రి రాజీనామా చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ శుక్రవారం పరిశీలించారు. మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన ముగ్గురు మహిళలపై దారుణంగా మహిళలను నగ్నంగా మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన గౌరవం ఇదేనా అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ తాడూరు మండల నాయకులు వెన్నుపోతుల పెద్ద కురుమయ్య, ఐ టి యు సి నాయకులు మంచేల, కురుమయ్య మేస్త్రి ఏ బాలయ్య ఏ మదిలేటి హుస్సేన్ దితరులు పాల్గొన్నారు



వంగూరు : మణిపూర్ లో జరిగిన మహిళలపై జరిగినటువంటి సంఘటనకు నిరసనగా వంగూరు మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో ఉప తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో రేణుక వెంకటమ్మ ఎల్లమ్మ బాల నారాయణ లక్ష్మయ్య రాఘవేందర్ దేవమ్మ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో మణిపూర్ లో గిరిజన మహిళలపై జరిగినటువంటి సంఘటనను నిరసనగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి వి గోపాల్ నాయక్ గిరిజన నాయకులు శంకర్ నాయక్ తిరుపతి నరసింహ నరసింహ బాలు తదితర గిరిజనులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న దేశిటిక్యాల పాఠశాల

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేశిటిక్యాల పాఠశాలలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలో పడిపోతున్న స్లబ్ పెచ్చులు. పాఠశాలకు సెలవులు ఉండడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులను ప్రమాదం నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరారు కార్యక్రమంలో జి. ఎల్లయ్య , ఎస్. కాశన్న, రాము, డి.ఎల్లస్వామి డి. శ్రీశైలం.బి. కృష్ణయ్య, మైబుస్ రాజు డి. మధు, మల్లేష్. బి. మోహన్, శంకర్. నాగులు, డి. మాసయ్య పాల్గొన్నారు

23న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

కందనూలు : వచ్చేనెల 7న హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగబోయే 2వ నేషనల్ జావెలిన్ డే ను పురస్కరించుకుని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జావెలిన్ త్రో తో పాటు 100 మీటర్స్ 400 మీటర్స్ ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎల్లుండి(ఆదివారం) నిర్వహించబోయే జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికల నిర్వహణ కొరకై ఈరోజు మైదానాలను పరిశీలిస్తున్న అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టు పోలె అంజయ్య , అసోసియేషన్ సభ్యులు విష్ణు , స్పోర్ట్స్ ఇంటర్నేషనల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం భీమయ్య మరియు సంయుక్త కార్యదర్శి మల్లేష్ తదితరులు ఉన్నారు. ఈ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల కొరకై జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలను ఈనెల 23 వ తారీఖున ఎల్లుండి ఆదివారం కల్వకుర్తి సమీపానగల సీ బీ ఎం కళాశాల మైదానంలో నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.

'సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం'

తెలకపల్లి : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని ఎస్సై వి ప్రదీప్ కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో తెలకపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మొక్కజొన్న, పత్తి పంటల పరిశీలన

పెద్దకొత్తపల్లి : గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వానలకు మండలంలో, దేది నేనిపల్లి, ముష్టిపల్లి గ్రామాలలో రైతులు వేసిన పంటలైన మొక్కజొన్న, పత్తి పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి పరిశీలించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృశ్య పత్తి పంటకు పచ్చ దోమ ఉధృతం అవుతుందని దీనికి రైతులు ఇమిడో క్లో ఫైడ్, ఎసిఫేట్ మందులను పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట ఏఈఓ లు ముజీబ్, జానకి రాములు, రాధ రైతులు గోపాల్ గౌడ్ ,మల్లేష్ ,మల్లయ్య ఉన్నారు.

'పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి'

తాడూర్ : భారీ వర్షాలు వరదల అనంతరం పాఠశాల ప్రారంభ సందర్భంలో కింది జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిహెచ్ఎం నోడల్ అధికారి తిరుపతయ్య ఒక ప్రకటనలో తెలిపారు వరద ముంపు కు గురి అయిన పాఠశాల భవనం పరిశీలించి ప్రమాదకరంగా వుంటే వాటిలో విద్యార్థులను కూర్చోబెట్టకండని తెలిపారు. పాఠశాలల భవనం చుట్టూ పరిశుభ్రత పాటించాలని పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రకటనలో ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

'అమానవీయ సంఘటనలను ఖండిద్దాం'

నవతెలంగాణ కందనూలు

75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాలు, చంద్రయాన్ -3 వంటి సంఘటనలతో యావత్ ప్రపంచం మన మానవత, శాస్త్రీయత లను పరిశీలిస్తున్న వేళ మన దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఆడవారిపై జరుగుతున్న అమానవీయ సంఘటనలను రాజకీయ పార్టీలకు,సిద్ధాంతలకతీతంగా ఖండించాల్సిన అవసరం వుందని జిల్లా కేంద్రానికి చెందిన ఫిజిక్స్ ఐఐటీ ఫ్యాకల్టీ, శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు,కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో ఫిజిక్స్ అరుణ్ కుమార్,ఎల్లన్న, శ్రీనివాస్, రవికిరణ్,శివ, మహేష్ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థికి చెక్కుందజేత

బిజినేపల్లి : మండలంలోని ఉడుగుల కుంట తండా గ్రామ నివాసి పాండు కుమార్తె శ్యామల మెడిసిన్ సంవత్సర ఫీజు 60 వేల రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ప్రతి సంవత్సరము 60,000 రూపాయల చొప్పున మూడవసారి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శ్యామల కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమయ్య, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పులిందర్, మంగి విజయ్, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

• ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



గట్టు : మణిపూర్‌లో మహిళలను నగ్నం ఊరేగించి అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. శుక్రవారం గట్టు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మణిపూర్ ఘటనను ఖండిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులకు అదుపు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మహిళలు చైతన్యవంతులై పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆందోళనలు చేస్తే తప్పా ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే పరిస్థితుల్లో ప్రభుత్వాలు లేవన్నారు. ఈ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని మహిళలు చైతన్య వంతులుగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని మణిపూర్ నిందితులకు 24 గంటల్లో శిక్ష పడకపోతే బీజేపీ భవనాలను దేశవ్యాప్తంగా ముట్టడిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తిములమ్మ , లక్ష్మి, జయమ్మ , శాంతమ్మ , పద్మ , రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్ : నగ్నంగా ఊరేగించి గ్యాంగ్ రేప్, హత్య చేసిన దుండ గులను కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు సిద్ధు, పగతిశీల మహిళా సంఘం జిల్లానాయకురాలు బిజ్వార్ సర్పం చ్ సావిత్రమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం ఊట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంగ్‌పోక్ సెక్మయ్ సమీపంలో మే 4న చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. పట్టపగలు కుకి తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో ఇద్దరిని హతమార్చిన దుండగులను కఠిన ంగా శిక్షించాలన్నారు. రాకెట్ యుగంలో కూడా ఇలాంటి అనాగరిక చర్యలకు పాల్పడడం, ఆటవిక రాక్షస చర్యలకు పూనుకోవడం దారుణమని, ఇలాంటి ఘటనలు పునావృత్తం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలు, గిరిజనులు, దళితులు, మైనారిటీలపై దాడులు మానభంగాలు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మహిళలకు రక్షణ కరు వైందని వాపోయారు. ఈ ఘటనను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళ సంఘం నారాయణపేట జిల్లా నాయకురాలు ఎల్లమ్మ, ఎంపీటీసీ మాదరం హనుమమ్మ, బిజ్వార్ గ్రామ మహిళ సంఘం నాయకులు మాదరం నారాయణమ్మ, సుజాత, అనసూయ, అరుణ, పీవైఎల్ గ్రామ నాయకులు డీ.రవి, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఎం. అనిల్ పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నిరసన



ఉండవల్లి : మణిపూర్ ఘటనకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యతిరేకతతో బీజేపీ ప్రభుత్వంపై నిర సన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆ సమర్థతవల్ల నేడు మనుషులపై, మహి ళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యత వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ట్రాన్స్పోర్ వాహనాల యజమానుల సంగం నాయకులు వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు మహబూబ్ బాషా, మహేష్ , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


మణిపూర్ అల్లర్లకు కేద్రమే కారణం : సీపీఐ



జోగులాంబ గద్వాల : ట్రైబల్ మహిళలపై హత్యాచారం హత్య చేస్తే చూస్తూ ఊరుకుంటారా? సుప్రీం కోర్టు చెప్పితేగాని స్పందించారా అని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో మైతీలు కుక్కిల జాతుల మధ్య వైషమ్యాలను పెంచి రాజకీయా ప్రయోజనాల కోసం రావణకాష్టంగా మార్చిన చర్యలు దేశంలో అత్యంత హృదయ విధారకర,యావత్తు దేశంత లదించుకొనేలా ఉన్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా సమితి పేర్కొంది. పార్టీ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు పార్టీ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఇంత దారుణమైన సంఘ టనలు ఎన్నడుచూడలేదన్నారు. తక్షణమే బాధ్యత వహించి ప్రధాన మం త్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అత్యాచారం, హత్య చేసి, బహి రంగంగా చంపడంవరకు వచ్చిం దంటే దేశం ఇటు పోతుందో ఈ పాలకుల విధానాలతో అర్థమతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యరాజు, కాశీం, షేసన్న, ఏఐ ఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, హనుమేష్ పాల్గొన్నారు.

మణిపూర్ అల్లర్లకు కేంద్రమే బాధ్యత వహించాలి

• పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి



నారాయణపేట టౌన్ : మణిపూర్ అల్లర్లకు కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించాలని, అమ్మా యిలను నగ్నంగా ప్రదర్శన చేసి ఊరేగించిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహా య కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ,అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ అల్లర్లపై నరేంద్ర మోడీ, అమిత్ షానే పూర్తి బాధ్యత వహించాలన్నారు. లేని పక్షంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి,టౌన్ అధ్యక్షులు సునీత, జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి, టౌన్ ఉపాధ్యక్షులు రాధమ్మ అరుణ, లక్ష్మి, నాగమ్మ, గజలమ్మ పాల్గొన్నారు.

నివేదిక అందజేయాలి : తహసీల్దార్

ఉండవల్లి : మండలంలోని 13 గ్రామపంచాయతీలో కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారి జాబితాను బీఎల్వోలు ఈ నెల 27 నాటికి పూర్తిస్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందజేయాలని తహసీల్దారు వీరభద్రప్ప కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, డీటీ జయంతి , ధర్నిష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



ధరూర్ : ఈ ఏడాది నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌లో మండలంలోని కోతలగిద్ద గ్రామానికి చెందిన పి.మహేశ్వరి ప్రతిభ కనబర్చి జార్ఖండ్ రాష్ట్రం, ధన్బాద్‌కి ఐఐటీలో సీటు సాధించింది. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి పీ. మహేశ్వరిని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో మంచిగా చదివి ర్యాంకు సాధించి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉద్యోగం సంపాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, గద్వాల ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోరారు. రంగస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..

గట్టు : ధరూర్ మండలం, కోతలగిద్ద గ్రామానికి చెందిన పీ. మహేశ్వరి ఈ ఏడాది నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌లో ప్రతిభ కనబర్చి జార్ఖండ్ రాష్ట్రం, ధన్బాద్‌కి ఐఐటీలో సీటు సాధించింది. శుక్రవారం గట్టు మండల కేంద్రంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు హన్మంత నాయుడు పి.మహేశ్వరికి ఫోన్ పే ద్వారా రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశాడు. దీంతో మహేశ్వరి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారుల సూచనల మేరకు..

పంటలు సాగు చేయాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : వ్యవసాయాధికారుల సూచనల మేరకూ రైతులు పంటలను సాగు చేయాలని, విత్తనాలు వెదజల్లే పద్దతి చేసుకుంటే తక్కువ లేబర్‌తో ఎక్కువ పంటదిగుబడితో పాటు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశముందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్, 2023లో వర్ష పాతం సాదారణంగా ఉందని, జూన్ నెలలో సాధారణ వర్షపాతం కంటే 23శాతం వర్షపాతం తక్కువగా నమోదైనట్లు పేర్కొన్నారు. జూలై నెలలో 73.9 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, ఇప్పటివరకు 52.8 శాతం మాత్రమే కురిసిందని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వర్షపాతం లోటు లేదని అన్నారు. గత సంవత్సరంలో 1,75,700 ఎకరాలలో సాగు విస్తీర్ణం జరిగందని, ఈ సంవత్సరం జూలైలో 28.6మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైందని , వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలన్నారు. రైతులు జూలై నాటికి 1.75 లక్షల ఎకరాలు రైతులు వివిధ పంటలు సాగు చేశారని, అయితే ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యం కావడంతో ఇప్పటివరకు 83000 ఎకరాల్లో మాత్రమే రైతులు పంటలు సాగు చేశారని అన్నారు. జూలై 31 వరకు అనువైన పంటలు వరి, మొక్కజొన్న, సజ్జలు, రాగి, కొర్ర, కందులు స్వల్ప కాలిక వ్యవది లో పండే వేరుశెనగ, ఆముదం, పొద్దు తిరుగుడు, ఎర్ర మిరపపంటలు సాగు చేసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల వల్ల పంటలు నష్టం వాటిల్లిందని తెలిస్తే అట్టి కంపెనీ లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పంటలు నష్టపోయిన వాటిపై సమగ్ర విచారణ జరిపి తగిన పరిష్కారం చేస్తామని తెలిపారు. రైతులందరికీ ఎటువంటి సమస్యలు ఉన్న వ్యవ సాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లా ప్రజలు అప్రమ త్తంగా ఉండా లన్నారు. పాత ఇండ్ల లో ఉన్న వారందరినీ సురక్షిత ప్రాం తాలలో ఉం డే విదంగా చూడాలని పంచాయతి సెక్రటరీలకు, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించడం జరిగిందని తెలి పారు. వర్షాకాలం పిడుగులు పడే టప్పుడు ప్రజలు బహి రంగ ప్రదే శాలలో , చెట్ల కింద ఉండరాదని సూ చించారు, సీజ నల్ వ్యాదులు రా కుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.



ఈవీఎంలపై అవగాహన : కలెక్టర్

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈవీ ఎంలపై అవగాహన కల్పించేందుకు చర్య లు తీసుకున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంతో ఈవీఎంల పనితీరుపై కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎంల పని తీరు, ఓటువేసే విధానం,వీవీ ప్యాడ్ ద్వారా ధ్రువీ కరిం చుకునే అంశాలపై ప్రజలకు వివరించారు. ఓటర్ల చైత న్యం పెంపొందించేందుకు ఈవీఎం డెమోనిస్ స్టేషన్ సెంటర్‌కు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈవీ ఎం మిషన్ పనితీరు ఉపయోగించే విధానం పై అవగా హన కల్పించేందుకు పోలింగ్ స్టేషన్ లొకేషన్‌లో ప్రతి గ్రామంలో మొబైల్‌వ్యానులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తమ పరిధి గ్రామాల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సృజన అధికారులకు సూచించారు. నమోదు అయిన ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టాలని, రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పరిధిలోని రౌడీ షీట ర్స్ , హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై పూర్తి నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరం లో జిల్లాలోని డీఎస్పీ, సీఐలు, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో ఎస్పీ నెలవారి నేర సమీక్ష నిర్వహించారు. అందులో భా గంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివ రాలను, యూటీ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.ఆయా పోలీస్ స్టేషన్ల వారీగా అమల వుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ అయిన రిసెప్షన్, బ్లూ కోల్ట్స్, సీసీటీ ఎన్ఎస్, పోర్ట్ డ్యూటీ, పెట్రో కార్స్, స్టేషన్ రైటర్స్, ఎస్‌హెచ్‌ఓ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, టెక్ టీమ్, వారెంట్స్ డ్యూటీ తదితర వాటిని పోలీస్ స్టేషన్లవారీగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తమ పరిధి లోని గ్రా మల పూర్తి సమాచారం ఉంచుకోవడం తో పాటు, సస్పెక్ట్, రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్న వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి మరల ఎలాంటి నేరాలలో పాల్గొన కుండా కౌన్సెలింగ్ చేయాలని ఎస్సైలను అదేశించారు. తమ పోలీస్ స్టేషన్ ల పరిదిలో ప్రతి సోమవారం కమ్యూనిటీ పోలీసింగ్, ప్రతి శుక్రవారం సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించాలని, ప్రతి నెల చివరి చివరి రోజు సివిల్ రైట్స్ డే ను నిర్వహించాలని అన్నారు. ప్రతి నెల సర్కిల్ వారీగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించాలని సర్కిల్ అధికారులకు సూచించారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఉద్రిక్తతలను పెంచుకోకుండ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవసరమైన మేరకు కళా బృందం, షీ టీమ్ బృందాలను వినియోగించుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ లలో నిందితులను ఎవరిని కూడా కొట్టడం, దూషించడం చేయవద్దు అని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌ను పకడ్బందీగా చేయటం ద్వారా నేరాలను తగ్గించగలమని అన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం ద్వారా రోడ్ ప్రమాదాలు తగ్గే అవకాశం వుందని అన్నారు. వచ్చిన ఫిర్యాదులను పారదర్శకంగా విచారించి కేసు నేమోదు చేయాలని, నమోదు అయిన ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఫాలో కావాలన్నారు. కోర్టు కేసులలో శిక్షల శాతం పెంచేందుకు ప్రతి వారం ఎస్‌హెచ్‌ఓలు కోర్టు డ్యూటీ అధికారులతో మీటింగ్ నిర్వహించి సమీక్షించుకోవాలని అన్నారు. కోర్ట్ ట్రయల్స్ సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. నేర నియంత్రణకు, నేర చేదనకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ పీ. వెంకటేశ్వర్లు , ఎస్పీ ఇన్స్పెక్టర్ శివకుమార్, సీఐ శ్రీనివాస్, శాంతినగర్ సీఐ శివ శంకర్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డీసీఆర్బీ, సిబ్బంది, ఐటీ సెల్, సిబ్బంది పాల్గొన్నారు.

వినూత్న రీతిలో జీపీ కార్మికుల నిరసన



నారాయణపేట టౌన్ : గత16 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నారాయణపేట మండల పరిషత్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శిబిరంలో శుక్రవారం ఒంటి కాలుతో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా బాల్‌రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చేదాకా సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఈ సమ్మెకు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామచంద్రి , భీమ్సప్ప నగేష్ సాయిబాబా బాల్రాజ్ అశోక్ కథలప బాల నరసింహులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్



గట్టు :పత్తి రైతులను ఆదుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గట్టు మండలంలో విత్తన పత్తి రైతులతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా ఆలూరు,సల్కపురం, రాయపురం గ్రామాల్లోని పత్తి రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌తో రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఏళ్లుగా పత్తి సాగు చేస్తున్న అప్పులపాలవుతున్నామని, ఒకవైపు పెట్టుబడులు, కూలీలు రేట్లు పెరుగుతున్నా విత్తన పత్తి ప్యాకెట్‌పై ధరలు మాత్రం పెరగడం లేదని మరోవైపు మధ్య దళారుల చేతుల్లో వడ్డీలు, కమిషన్ల పేరున,ఫెయిల్ కాకున్న కూడా ఫెయిల్ అయినట్లు చెబుతూ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి అప్పుల పాలయి నష్టం వస్తున్నట్లయితే ఎందుకు సాగు చేస్తున్నారని రంజిత్‌కుమార్ ప్రశ్నించగా.. అప్పులు కట్టడానికి విత్తన పత్తిని సాగు చేస్తున్నామని ఒకవేళ సాగు చేయకపోతే ఆర్గనైజర్లు తమ అప్పులు కట్టాలని తమ ఇండ్ల ముందరికి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్లుగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులు ఒకవైపు ఆర్గనైజర్ల దోపిడీకి, నష్టాల ఊబీలో కూరుకుపోయి, అప్పుల పాలై ఉన్న పొలాలను కూడా ఆర్గనైజర్లు గుంజుకుంటున్నారని, మరోవైపు ఎర్ర తెగులుతో రైతులు నష్టపోతున్నా.. కంపెనీలు, ఆర్గనైజర్లు గాని స్పందించడం లేదని అన్నారు. వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజ్, లక్ష్మన్నపరశురాముడు, వెంకట్ రాములు, గోపాల్, మీసాల కిష్టన్న, ఆశన్న, నేతన్న, జమ్మన్న గోవిందు భూపతి నాయుడు, యల్లేశ్, వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



బహుజన జెండా ఎగరవేయడమే లక్ష్యం : జిల్లా చైర్మన్ గొంగళ్ల

ధరూర్ : బహుజన జెండా ఎగరవేయడమే లక్ష్యం అని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కేటిదొడ్డి మండలం నందిన్నె నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నడిగడ్డ ప్రాంతంలో గ్రామాల్లో బహుజన జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి బహుజన జెండాను ఎగురవేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా చిత్తశుద్ధి గల నాయకత్వంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేస్తూన్నామని అన్నారు. నందిన్నె నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మేస్త్రి వెంకన్న, గ్రామ అధ్యక్షులుగా వన్నప్ప, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, బొడ్రాయి వెంకన్న, కార్యదర్శిలుగా వీరన్న, తిమ్మప్ప, సహాయ కార్యదర్శిలుగా సురేష్, జయరాములు, కోశాధికారిగా మహేష్, సోషల్ మీడియా ఇంచార్జి గా ప్రకాష్, కార్యవర్గ సభ్యులు తరుణ్, బుడ్డ మల్లయ్య, పిట్టల హనుమంతు, బొడ్రాయి వీరన్న, శంకర్, కొత్త వీరన్న, శాంతప్ప, తాయప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, కేటి దొడ్డి మండల సీనియర్ నాయకులు విజయ్, మండల సమన్వయకర్త ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు ఇబ్బందులు..

కృష్ణ : వర్షం వస్తే ఆవస్థలో ఆ గ్రామం సరైన రహదారులు లేక గ్రామానికి చేరుకోవడం పెద్ద కష్టంగా మారింది. కృష్ణ మండలం అయినాపూర్ గ్రామానికి వెళ్లాలంటే చేగుంట గ్రామం నుంచి రైల్వే వంతెన కింది నుంచి ప్రయాణించాలి. బుధవారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వంతెన కిందకు భారీగా నిరోచ్చి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొం టున్నారు. సాధారణ రోజుల్లో కూడా నీరు ఆగింది ఆగినట్లే ఉండడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదు ర్కొంటామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఐనాపూర్ గ్రామానికి చేరాలంటే ఈ దారే ప్రధాన మైనది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నీరు నిలవకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.



బీఆర్ఎస్‌లో చేరిక : ఎమ్మెల్యే



మల్దకల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న నాయ కుడు సీఎం కేసీఆర్ అన్నారు. భవిష్యత్‌లో ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా అందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంతకుముందు గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మల్దకల్ మండలంలోని నేతివానిపల్లి గ్రామనికి చెందిన నాయకులు సర్పంచ్ వీరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. చేరిన వారిలో హేమ్ల నాయక్, ఆనంద్ నాయక్, గోపాల్ నాయక్, హిరమాన్ నాయక్, జానీ నాయక్, భాషా నాయక్ ,పాండు నాయక్, శ్రీనివాస నాయక్ ,హనుమంతు నాయక్, రాములు నాయక్ ఈశ్వర్ నాయక్ వెంకటేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,వెంకటేష్ నాయక్, చంద్రయ్య నాయక్, లాల్య నాయక్, పుల్లయ్య నాయక్ ,ఈశ్వర్ నాయక్, తిమ్మప్ప నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శేషం పల్లి నర్సింహులు, అజమ్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



జోగులాంబ గద్వాల :మల్దకల్ మండలంలోని కుర్తి రావుల చెరువు గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తనయుడిని ఘనంగా సన్మానించారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే తన యుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఉర్దూ ఘర్ కమ్ షాదీ ఖానా నిర్మాణానికి ప్రభుత్వ నుంచి ఉత్తర్వులు జారీ చేసి రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణం చేయ డానికి కేటాయించడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రివర్యులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్యేబీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని మైనార్టీ నాయ కులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, ఆంజనేయులు, మహమూద్ ఆలీ, గజ్జలన్న, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



జోగులాంబ గద్వాల/ ధరూర్ : సంగాల చెరువు సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్దకల్ మండ లంలోని మేకలసోంపల్లి గ్రామానికి చెందిన యువకుడు అజయ్ మృతి చెందారు. ఈ విషయం తెలు సు కున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహ న్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ధరూర్ మండలం కేంద్రం చెందిన యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్ ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి రమేష్‌రెడ్డి, ధరూర్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముసురు వర్షానికి కూలిన ఇల్లు

ఊట్కూర్ : ఇటీవల కురుస్తున్న ముసురు వర్షానికి మట్టి ఇల్లు కూలి తీవ్ర నష్టం వాటిల్లిన సంఘటన మండ లంలోని చిన్నపొర్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్నపొర్ల గ్రామానికి చెందిన కోస్మి రాజు మట్టి ఇల్లు కూలింది. దీంతో ఇంట్లో ఉన్న దాదాపు క్వింటాల్ బియ్యం తడిసిపోయాయి. అలాగే కొంతమేరకు వంట సామాగ్రీ ధ్వంసమైంది. చేనేత పని చేస్తూ జీవనం గడిపే వారమని బాధితుడు తెలి పారు. మట్టి ఇల్లు కూలిపోవడంతో కొంత మేరకు చేనేత పని చేయడంలో ఇబ్బందికరంగా మారుతుందని ఆయన ఆవేదనవ వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు.

పరిశీలించిన ప్రజాప్రతినిధులు

కోస్మి రాజు ఇల్లు కూలిపోయిన విషయం తెలుసుకున్న సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎస్ఎం షకీల్, అల్తాఫ్‌లు కూలిన ఇంటిని పరిశీ లించారు.బాధిత కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.